## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



తీగలపల్లిలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్

**రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు**

కోడేరు, మే 16 : జిల్లాలో అకాలవర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తీగలపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొను గోలు కేంద్రాలు నత్తనడకన కొనసాగుతున్నాయని లారీలకొరతవల్ల ధాన్యం కేంద్రాల్లోని ఉందని తక్షణమే లారీలను ఏర్పాటు చేయించి ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని వ్యవసాయ మార్కెట్లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోతున్నారని తడిసిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సూచించారు. తీగలపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో 40 కిలోల బస్తాకు కిలో400 గ్రాములు అధికంగా తూకం వేస్తున్నారని తాసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన తాసీల్దార్ విజయ్‌కుమార్ 40కిలోల బస్తాకు అదనంగా ఖాళీబస్తానే తూకం వేయాలని సూచించారు. 14శాతం తేమఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాములు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న శేఖర్

- **బీఆర్‌ఎస్ రాష్ట్రనేత శేఖర్**

వెల్దండ, మే 16 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కుప్పగండ్ల మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మొదటిబహుమతిగా రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమిని చూసి నిరాశ చెందకూడదని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. యువత బెట్టింగ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్, దశరథం, విష్ణు, మహేశ్, శ్రావణ్, కిరణ్, రియాజ్, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

పెద్దకొత్తపల్లి, మే 16 : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలల్లో ఐకేపీ కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఆయన సీపీఐ నాయకులతో కలసి పరిశీలించారు. కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలులో ఆలస్యంచోటు చేసుకోవడంతోనే రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలసి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఆయనవెంట నాయకులు ఉన్నారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన**

బిజినేపల్లి, మే 16 : మండలంలోని లట్టుపల్లిలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ శ్రీరాములు ఆకస్మిక తనిఖీచేశారు. కేంద్రాల వద్ద రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.

యార్డుల్లోకి వచ్చిన వెంటన వడ్లను కొనాలన్నారు.

## యువవికాసం ఇంటర్వ్యూలకు హాజరు

బల్మూరు, మే 16 : రాజీవ్‌యువవికాసం యూనియన్‌బ్యాంక్, గ్రామీణ బ్యాంక్ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు అభ్యర్థుల హాజరయ్యారని ఎంపీడీవో రాఘవులు, అధికారులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, కార్పొరేషన్ అధికారి జ్ఞానేశ్వర్ శుక్రవారం తెలిపారు. మండలంలో మొత్తం 2,041మంది దరఖాస్తులు చేసుకున్నారు. కేవలం1,168మంది హాజరయ్యారని తెలిపారు.

**ముగిసిన ఇంటర్వ్యూలు**

వంగూరు, మే 16 : మండలంలో యువవికాసం ద్వారా నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు శుక్రవారంతో ముగిశాయి. మండలంలో మొత్తం1,967 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఈ నెల 6నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

**కొల్లాపూర్‌లో..**

కొల్లాపూర్‌రూరల్, మే 16 : రాజీవ్ యువవికాసం పథకానికి ఆయా బ్యాంక్‌ల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా బ్యాంకు అధికారులు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారులు లైన్‌లో నిలబడలేక యువతీ యువకులు చెట్లకింద సేద్యం తీర్చుకున్నారు. మంచినీటి సౌకర్యం కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దరఖాస్తు దారులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

## రాములమ్మ కేసును ఛేదించిన పోలీసులు

నాగర్ కర్నూల్ రూరల్, మే 16 : మండలంలోని కుమ్మెర శివారులో రెండు రోజుల క్రింద కుళ్లిన స్థితిలో గుర్తించిన పగడాల రాములమ్మ మృతికేసును పోలీసులు ఛేదించిన వివరాలను విలేకరుల సమావేశం సీఐ కనకయ్య వెల్లడించారు. వివరాలు ఇలా.. లింగసానిపల్లికి చెందిన బోనాసి పరశురామ్, వసంతపూర్‌కు చెందిన హరీశ్ ఇద్దరూ జేసీబీ వద్ద పని చేసేవారన్నారు. రాములమ్మను పరశురామ్ ఫోన్ చేసి రమ్మని పిలిచాడు. అనంతరం ఆమెను బైక్‌పై కుమ్మెర భీంరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పొలంలోకి తీసుకెళ్లి శారీరకంగా వాడుకున్నారు. ఈ క్రమంలో ఆమెపై ఉన్న బంగారు చెవి కమ్మలు, కాళ్ల పట్టీలు, ఇతర సొమ్ములకు ఆశపడి ఆమెను చంపేశారు.

రాములమ్మ సెల్‌ఫోన్‌డాటా ఆధారంగా దర్యాప్తులో పరశురాంను నిందితుడిగా గుర్తించి ఎస్సై గోవర్ధన్ నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును త్వరగా ఛేదించినందుకు ఎస్పీ వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్ పోలీసు సిబ్బందిని అభినందించారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**CHANGE OF NAME**

I, **ABDUL ANWAR PASHA** S/o **ABDUL AZIZ MIYA,** Occ: Army Soldier, R/o, H.No: 3-40, Udandapur (V), Jadcherla Mandal, Mahabubnagar Dist., T.S., India. I above named Indi is hereby submitted that my mother name and date of birth was erroneously mentioned in my service documents as **GOUSYA BHEGHAM** instead of **GOUSIA BEGAM** and Date of Birth as **06-02-1962** instead of **01-01-1963** as per Aadhaar card & Pan card.

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

**NT-336370-All**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748


# కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

- **కలెక్టర్ బదావత్ సంతోష్**



అచ్చంపేటలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చంపేట రూరల్, మే 16 : వరి కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామ ని కలెక్టర్ బదావత్ సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ప ట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో లింగోటం-అచ్చంపేట కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. అకాలవర్షాలు కురుస్తున్నందున మార్కెట్ అధికారులు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు అందించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరిచి ఆరబెట్టి కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని వేగవంతంగా ఎంపిక చేసిన మిల్లులకు తరలించాలన్నారు. కలెక్టర్‌వెంట ఆర్డీవో మాధవి, తాసీల్దార్ చంద్రశేఖర్, డీఎస్‌డీవో శ్రావణ్, డీటీ హేమ్లానాయక్, విండో సీఈవో ఎల్లయ్య, సిబ్బంది మల్లేశ్ ఉన్నారు.

**సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

అమ్రాబాద్, మే 16 : 18న జరిగే ఇందిరాసౌరగిరి జలవికాస పథకం ప్రారంభోత్సవానికి ముమ్మరంగా జరుగుతున్న పనుల ఏర్పాట్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని మాచారం గ్రామంలో.. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం జలసౌధ పనులను, రైతుల పోడుభూముల్లో జిల్లా యంత్రాంగం వేసిన బోరుబావులను పరిశీలించారు. ఆర్వోఎఫ్‌ఆర్ పట్టా ఉన్న పోడుభూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు బోరుబావులు తవ్వించడం ద్వారా నీటి సదుపాయం, సౌరవిద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచడం ద్వారా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సీఎం సొంత జిల్లాలో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్‌గోపిడి, డీటీడీవో ఫిరంగి, డీఎఫ్‌వో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు జగన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పెయింటర్ మృతి

పెద్దకొత్తపల్లి, మే 16 : మండలంలోని జొన్నలబొగుడ గ్రామానికి చెందిన భీమ్లానాయక్ 45 మృతి చెందారు. శుక్రవారం పాన్‌గల్ మండలంలోని కేతపల్లి గ్రామంలో పెయింట్ వేసేందుకు పనినిమిత్తం వెళ్లారు. పనిచేసే క్ర మంలో ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెయింటర్ కుటుంబాన్ని ఆదుకోవాలని పెయింటర్ల సంఘంతో పాటు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## జర్నలిస్టు మృతికి నివాళి

నాగర్‌కర్నూల్, మే 16 : జిల్లా కేంద్రానికి చెందిన రాష్ట్రీయ సహారా ఉర్దూ దిన పత్రిక విలేకరి ఖాజా తాహెర్ నిజామొద్దీన్ అహ్మద్ అకాల మరణంపై జిల్లా కేంద్రంలోని పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## 18న పౌరహక్కుల మహాసభను జయప్రదం చేయాలి

అచ్చంపేట, మే 16 : పౌరహక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 16వ మహాసభలను ఈనెల 18న గద్వాలలోని నవోదయ విద్యాలయం నల్లకుంటలో జరుగనున్నదని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు జక్కా బాలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్రప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. సభలో ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు సుభాన్, పౌరహక్కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, సహాయ కార్యదర్శి తిర్మలయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జక్కా బాలయ్యలు ప్రసంగిస్తారని తెలిపారు.

## 24న ప్రాజెక్ట్‌పై, పీసాయాక్ట్‌పై సమావేశం

బల్మూరు, మే 16 : ఉమమహేశ్వర ప్రాజెక్ట్ నిర్మాణం పనుల, భూసేకరణ కోసం, పీసాయాక్ట్ 2011 పై ఈనెల 24న ఉదయం 10గంటలకు బల్మూరు గ్రామ పంచాయతీ వద్ద సమావేశం నిర్వహిస్తున్నామని అచ్చంపేట ఇరిగేషన్ డీఈ బాలస్వామి, ఎంపీడీవో రాఘవులు శుక్రవారం తెలిపారు. మండలంలోని అనంతవరం, మైలారం, బల్మూరు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొనాలని సూచించారు.

## ప్రతి గ్రామంలో మొక్కలను పెంచాలి

వెల్దండ, మే 16 : ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతి గ్రామంలో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని జాతీయ ఉపాధిహామీ పథకం ఏపీవో ఈశ్వర్‌జీ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలోని వననర్సరీలో మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. మొక్కలను జాగ్రత్తగా పెంచి సకాలంలో అందించాలన్నారు. ప్రతిగ్రామంలో 8,500 మొక్కలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ల్యాండ్ లెవలింగ్, ఇతర ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

ఊర్కొండ, మే 16 : మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన లింగమ య్యా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందున వైద్యఖర్చులకు రూ.1.70లక్షల ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం బాధితుడికి మండల నాయకులు అందజేశారు. రాంచంద్రయ్య ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తాసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన ఆర్డీవో

నాగర్‌కర్నూల్, మే 16 : తెలకపల్లి తాసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో సురేశ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలురికార్డులను తనిఖీ పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాపాలన సాగించాలని అధికారులకు సూచించారు. భూమాత పథకంలో పెండింగ్‌లో ఉన్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది కార్యాలయానికి వచ్చే విషయంలో సమయపాలన పాటించాలని, ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు చోటివ్వొద్దు

- **గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి సంగప్ప**



కార్యదర్శులకు దిశానిర్దేశం చేస్తున్న సంగప్ప

తాడూరు, మే 16 : ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు మంజూరు చేస్తున్న ఇందిరమ్మ నిర్మాణం విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి అవకతవకలు లేకుండా తప్పనిసరిగా పాటించాల్సిందేనని గృహ నిర్మాణశాఖ జిల్లా అధికారి సంగప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణానికి సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు ని ర్మించుకోవాల్సిన లబ్ధిదారులు ముందుగా స్థలాన్ని ఎంపిక చేసుకుని ముగ్గుపోసిన అనంతరం పంచాయతీ కార్యదర్శితో ఆన్‌లైన్‌లో పొందుపర్చుకొని బేస్‌మెంట్‌ను అధికారులు సూచించినట్లు విధంగా ఇల్లు నిర్మాణ పనులు చేయాలన్నారు. అంతకుమించిన తగ్గిన బిల్లులు మంజూరు విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయి కావున ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా 600 స్క్వైర్‌ఫీట్లలో ఇంటిని నిర్మించుకున్నట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడుదఫాలుగా వారికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. నిర్మాణ విషయంలో నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లినట్లయితే ఆర్థికసాయం అందే విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయని, కావున లబ్ధిదారులు క్షేత్రస్థాయిలోని అధికారులకు సహకరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ జనార్దన్, ఎంపీవో, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకుడు

- **రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకుడు లింగయ్య**

కల్వకుర్తి రూరల్, మే 16 : ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకుడు లింగయ్య అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన డీఈవో రమేశ్‌కుమార్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులపైన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచి విద్యార్థులలో మెరుగైన సామర్థ్యాలను అందించి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలుచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌పీలు తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం..**

వెల్దండ, మే 16: ప్రైవేట్‌కు దీటుగా చదువు చెబుతామని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని మండలంలోని కొట్ర గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం కొట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమకుమారి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ సోని, ఉపాధ్యాయులు రామారావు, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి**

నాగర్‌కర్నూల్ రూరల్, మే 16 : ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు సరైన క్రమశిక్షణ, వసతులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, పౌష్టికాహారం తదితర సౌకర్యాలు ఉంటాయని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని తూడుకుర్తి జెడ్పీ ఉన్నతపాఠశాలలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, ప్రకాశ్, నరసింహారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల, మే 16 : తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బిచ్యానాయక్ కోరారు. శుక్రవారం బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**లింగాలలో..**

లింగాల, మే 16 : ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. శుక్రవారం జెడ్పీఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, మే 16 : ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాబోధన ఉంటుందని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని జూపల్లిలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తాడూర్‌లో**

ఉప్పునుంతల, మే 16 : మండలంలోని తాడూర్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి, శ్యామల, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొట్రలో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు..

## సమ్మెను జయప్రదం చేయండి

కొల్లాపూర్, మే 16 : కార్మికుల హక్కులరక్షణ కోసం ఈ నెల20న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మెకు సహకారం అందించాలని పలు కార్మిక సంస్థల్లో సమ్మె నోటీసును అందజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మికుల హక్కులు కుదించినట్లు పేర్కొన్నారు. పని గంటలను కూడా అనధికారికంగా పెంచినట్లు తెలిపారు. లేబర్‌కోడ్లను రద్దుచేసి కార్పొరేట్ రంగానికి మేలు చేస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకు పూట గడవని కార్మికుల హక్కులను కాలరాస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె అనే ఆయుధంతో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, మే 16 : మండలకేంద్రానికి చెందిన శంకరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్య గౌడ్ పరామర్శించారు. అనంతరం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భరత్‌గౌడ్, మహేశ్, తిరుపరెడ్డి, నారాయణ, కిష్టాల్, కృష్ణయ్య, నాగార్జున్‌గౌడ్, పుట్టశివ ఉన్నారు.

## మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం

తిమ్మాజిపేట, మే 16 : బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (బైరెడ్డి) ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో కొన్ని రోజులుగా మహిళ సంఘాల సభ్యులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సంస్థ ఆధ్వర్యంలో 55మంది మహిళలకు మగ్గం, జర్దోసి వర్క్‌ను నేర్పించారు. శిక్షణ సందర్భంగా ఉచితంగా భోజనం, మెటీరియల్ అందించినట్లు బ్రేడ్‌సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య తెలిపారు. ముగింపు సమావేశంలో బైరెడ్డి సంస్థ డైరెక్టర్ నాగరాజు, ఏడీఎం నాగరాజు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్ల పంపిణీ

ఉప్పునుంతల, మే 16 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారిణి స్వప్న ఆశ కార్యకర్తలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న కిట్లతో ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. చిన్నారులలో అంగవైకల్యం రాకుండా తొలిదశలోనే గుర్తించి సరైనచికిత్స అందించడానికి కిట్లు ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి అభిలాష్, సిబ్బంది, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

తిమ్మాజిపేట, మే 16 : మండలకేంద్రంలో శుక్రవారం సైబర్‌క్రైమ్‌పై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ప్రజలనుద్దేశించి ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. అపరిచితులు పంపిన లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు షేర్ చేయొద్దని, అపరిచితులతో తమ వివరాలు చెప్పరాదన్నారు. దీని వల్ల మీ ఖాతాల్లో డబ్బులు ఖాళీ అవుతాయన్నారు. ఇటీవల కొన్ని సీబీఐ కస్టమ్స్ అంటూ ఫోన్లు చేస్తున్నారని, భయపడి సమాధానాలు ఇవ్వరాదన్నారు. అపరిచితుల లింకులతో డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

పెంట్లవెల్లి, మే 16 : గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న అకాలవర్షాలపై మండలంలోని వివిధ గ్రామాల్లో పాడుబడిన పాత ఇండ్లలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ విజయసింహ అన్నారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉరుములు, మెరుపులతోపాటు గాలులతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉన్నదని కావున వ్యవసాయ రైతులు, పశువుల కాపర్లు, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ సూచించారు. అదేవిధంగా వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యం గా రహదారులవెంట విద్యుత్‌స్తంభాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసుకోవాలి

చారకొండ, మే 16 : కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని ఏఈవో అనూషా అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిపల్లిలో రైతుల వివరాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిరైతుకు విశిష్టమైన ఐడీ నెంబర్ ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మర్ ఐడీ కోసం రైతుఆధార్‌తో లింక్ ఉన్న ఫోన్, భూమి పాస్ పుస్తకం, ఆధార్‌కార్డుతో రిజిస్ట్రీ చేసుకోవాలని వివరించారు. శుక్రవారం మర్రిపల్లిలో 75మంది రైతుల రిజిస్ట్రీ నమోదు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు చెల్లించాలి

అచ్చంపేట రూరల్, మే 16 : మండలంలోని కమర్షియల్ వ్యాపారంచేసే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం పట్టణంలోని వివిధ దుకాణాల యజమానుల దగ్గర విద్యుత్ బిల్లులు వసూలు చేయగా ఆయన పరిశీలించారు. 14రోజుల్లో తమ బిల్లులను చెల్లించాలని లేనిచో కనెక్షన్ తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని వ్యాపారస్తులు గమనిం చాలన్నారు. కార్యక్రమంలో ఫోర్‌మెన్ లక్ష్మణ్, లైన్‌మెన్ చందూనాయక్, సిబ్బంది సయ్యద్ పాల్గొన్నారు.

# డెంగీ నివారణపై అవగాహన కలిగి ఉండాలి

- **జిల్లా ఇన్‌చార్జి వైద్య, ఆరోగ్యశాఖాధికారి రవికుమార్‌నాయక్**

నాగర్‌కర్నూల్, మే 16 : డెంగీపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇన్‌చార్జి వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవికుమార్‌నాయక్ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాత కలెక్టరేట్ ప్రాంగణం నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధానవీధుల్లో డెంగీపై అవగాహన అవసరమని గుర్తు చేస్తూ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో డివిజన్ ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటదాసు, అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, డాక్టర్లు వాణి, డీపీవో రేణయ్య, డీపీఎంవో సుకుమార్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు నీరజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో ర్యాలీ**

ఉప్పునుంతల, మే 16 : మండలకేంద్రంలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, అభిలాశ్, సూపర్‌వైజర్ ప్రభావతి, స్టాఫ్‌నర్సు ఊఫత్ పాల్గొన్నారు.

**అమ్రాబాద్‌లో..**

అమ్రాబాద్, మే 16 : మండలంలోని మన్ననూర్ ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయడెంగీ నివారణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు వైద్యులు సుధాకర్ శుక్రవారం తెలిపారు. పీహెచ్‌సీ నుంచి అంబేద్కర్‌చౌరస్తా వరకు వైద్యబృందం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీవాణి, వైద్యుడు జాన్సన్ పాల్గొన్నారు.



అచ్చంపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, మే 16 : తాము ఉంటున్న పరిసరాలను ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ పియాంక అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెం గ్రామంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సత్యలక్ష్మి, సాయి రాంగౌడ్, నారాయణ పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో ర్యాలీ ప్రారంభిస్తున్న ఇన్‌జార్జి జిల్లా వైద్యాధికారి రవికుమార్‌నాయక్

**డెంగ్యూను తరిమికొడదాం : డిప్యూటీ డీఎంహెచ్‌వో**

అచ్చంపేట రూరల్, మే 16 : జనవాసాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే డెంగీని తరిమికొట్టినవారవుతామని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో సిద్దాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంత్, డివిజన్ ఉపమలేరియా అధికారి బిక్కులాల్, పర్యవేక్షకుడు హన్మంత్‌నాయక్ పాల్గొన్నారు.

**లింగాలలో..**

లింగాల, మే 16 : డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని వైద్యాధికారులు జయచంద్ర, దశరథం అన్నారు. డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రధాన వీధులగూండా ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది సుజాత, రాంచందర్, మల్లేశ్, పద్మ పాల్గొన్నారు.

**డెంగ్యూ నివారణకు కృషి చేద్దాం**

కల్వకుర్తి రూరల్, మే 16 : దోమల ద్వారా వ్యాపించే భయంకరమైన వ్యాధి డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో భీమానాయక్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉన్నారు.

**బల్మూరులో..**

బల్మూరు, మే 16 : మండలకేంద్రంలో శుక్రవారం డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించామని డాక్టర్ కల్పన తెలిపారు. దవాఖాన నుంచి గ్రామంలో సిబ్బందిచే ర్యాలీ చేశామని ఆమె సూచించారు.